**ఏలూరు: జూన్ 3, 2021:** **పత్రికా ప్రకటన**

జగనన్న తోడు పథకానికి అర్హులైన లబ్ధిదారులకు రుణాల మంజూరు ప్రక్రియను త్వరితగిన పూర్తిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ (అభివృద్ధి) హిమాన్షు శుక్లా బ్యాంకర్లను కోరారు.

స్థానిక కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ హిమాన్షు శుక్లా బ్యాంకర్లతో సమావేశమై జగనన్న తోడు, కొవిడ్ కారణంగా తల్లిదండ్రులను కొల్పోయిన చిన్నారులకు అందించే నష్టపరిహారంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న తోడు రెండవ విడత కార్యాక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 8వ తేదీన ప్రారంభించనున్నట్లు తెలిపారు. జగనన్నతోడు పథకం క్రింద చిరువ్యాపారులకు 10 వేల రూపాయిలు వడ్డీలేని రుణాన్ని మంజూరు చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు ధరఖాస్తుచేసుకున్న 5 వేల ధరఖాస్తులను బ్యాంకులవారీగా లక్ష్యాన్ని నిర్ధేశిస్తూ లోను మంజూరుకు పంపడం జరిగిందన్నారు. అర్హులైన లబ్ధిదారుల ధరఖాస్తులను పరిశీలించి లోను మంజూరు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలన్నారు. వైఎస్ఆర్ భీమా పథకం క్రింద లబ్ధిదారుల నమోదు 32 శాతం మాత్రమే పూర్తిఅయిందని, బ్యాంకర్లు ఈ విషయమై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. కొవిడ్ కారణంగా తల్లిదండ్రులను కొల్పోయిన చిన్నారులకు 10 లక్షల రూపాయిలను అందించేందుకు ఇటీవల ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 16 మంది అనాధలైన పిల్లలకు 10 లక్షల రూపాయిల చొప్పున నష్టపరిహారాన్ని మంజూరుచేసి 5 సంవత్సరాల కాల పరిమితికి ఎస్‌బిఐ, యూనియన్ బ్యాంకులలో ఫిక్సిడ్‌చేయడం జరిగిందన్నారు. ఫిక్సిడ్‌పై నెలా వారీ ఏయే బ్యాంకులు ఎంత శాతం వడ్డీని చెల్లిస్తున్నాయని ఆరాతీయగా ఎస్‌బిఐ 5.02 శాతం, 5.55 శాతం చెల్లిస్తున్నామని ఆయా బ్యాంకుల ప్రతినిధులు తెలిపారు. అత్యధికంగా డిసిసిబి 5.85 శాతం చెల్లిస్తున్నామని ఆ బ్యాంకు ప్రతినిధి తెలిపారు. ఎక్కువ వడ్డీ చెల్లించే బ్యాంకుకు ఫిక్స్ డిపాజిట్‌లను మార్చేందుకు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళి ఆలోచనచేస్తామన్నారు.

ఈ సమావేశంలో డిఆర్‌డిఏ పిడి జె.ఉదయం భాస్కరరావు, జెడ్‌పి సిఇవో పి.శ్రీనివాసులు, లీడ్ బ్యాంకు ఇన్‌ఛార్జి జిల్లా మేనేజర్ ఎల్.చంద్రకుమార్, వివిద బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

---

జిల్లా సమాచారశాఖచే జారీచేయడమైనది.